ఆంధ్రప్రదేశ్ దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 17 జూన్ 2025
పేజీలు - 08






# బలిజల్లో.. కాక!



## బలిజ సామాజిక వర్గంలో రగులుతున్న అసంతృప్తి

- సుగవాసి రాజీనామాతో మరింత అలజడి
- పార్టీకి నష్టం జరగకుండా దిద్దుబాటు యత్నం
- వేగంగా పావులు కదుపుతున్న టీడీపీ అధిష్టానం
- బలిజ నేతలకు-అధిష్టానానికి గ్యాప్ పెంచే నేతలపై నారా లోకేష్ ఆగ్రహం
- త్వరలో ఉమ్మడి జిల్లా బలిజ నేతలతో ప్రత్యేక సమావేశం?
- పార్టీ, నామినేటెడ్ పదవుల్లో అన్యాయం జరుగుతోంది : బలిజ నేతలు
- టీడీపీలోని ఒక వర్గమే మమ్మల్ని పార్టీకి దూరం చేస్తోంది..

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

టీడీపీ మమ్మల్ని విస్మరిస్తోంది. ఎన్నికల్లో వాడుకొని ఆపై ప్రాధాన్యత లేకుండా దూరం పెడుతోంది. పార్టీ పదవులు మొదలు నామినేటెడ్ పోస్టుల వరకు తమకు అవకాశాలు ఇవ్వడం లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తమ సామాజిక వర్గ నాయకులను అవమానకరంగా సాగనంపే ప్రయత్నం చేస్తున్నారని బలిజ నేతలు రగిలిపోతున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో ఇటీవల జరిగిన సుగవాసి బాలసుబ్రహ్మణ్యం రాజీనామా వంటి ఘటనలను చూపుతున్నారు. పార్టీపరంగా జరుగుతున్న అన్యాయంపై నేతల్లో చర్చ మొదలైంది. ఈ కాక అధిష్టానాన్ని తాకింది. పార్టీకి జరగబోయే నష్టాన్ని సరిదిద్దుకునేందుకు ఉమ్మడి జిల్లా బలిజ నేతలను బుజ్జగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. వారితో చర్చించేందుకు టీడీపీ కీలక నేతలకు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. త్వరలో బలిజ నేతలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం.

మిగతా 2పేజీలో

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిలంకూరు ఐసిఎల్ లో విచారణ చేపట్టిన ఆర్డీవో

7లో

## విద్యుద్ఘాతంతో రైతు మృతి..!



వార్త 6పేజీలో

## కూటమి పాలనలో అప్పు తప్ప అభివృద్ధి లేదు

8లో

## అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



8లో

## తల్లికి వందనం పై వైసీపీ విష ప్రచారం

### సూపర్ సిక్స్ పథకాలపై ఈనెల 23 నుండి కార్యక్రమాలు

### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకంపై వైకాపా నాయకులు విష ప్రచారం చేస్తున్నారని, వైసీపీ పాలనలో పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కరికే అమ్మ ఒడి ఇచ్చారన్నది గ్రహించాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు. ద్వారకా నగర్‌లోని

...మిగతా 2పేజీలో

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి



వార్త 2పేజీలో

## మలేరియా నివారణ చర్యలు గురించి అవగాహన ర్యాలీ



**కలసపాడు,మేజర్‌న్యూస్:** ప్రపంచ మలేరియా (డే) దినోత్సవం సందర్భంగా కలసపాడు మండలంలో ఎగువ తంబళ్లపల్లె గ్రామపంచాయతీ లోని సింగరాయ పల్లెలో మలేరియా దినోత్సవం సందర్భంగా, అవగాహన కార్యక్రమం, దోమలు పుట్టకూడదు దోమలు, పరిసరాలు పరిశుభ్రత,ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి తేజ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం ఎంఎల్‌హెచ్‌పి హేమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయితేజ మాట్లాడుతూ మలేరియా ఎట్లా వస్తుంది మలేరియా అనాఫిలిస్ ఆడ దోమ వల్ల దోమకాట వల్ల వస్తుంది,నివారణ పద్ధతులు,దోమలు పుట్టకూడదు దోమలు పరిశుభ్రహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి ప్రతి శుక్రవారం ఫ్రైడే కార్యక్రమం పాటించాలి అలాగే మురికి గుంటల్లో అబేట్ ద్రావకాన్ని చల్లాలి, గ్రామస్తులకు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి వారికి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి తేజ హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం ఎంఎల్‌హెచ్‌పి హేమావతి ఏఎన్ఎం షాహిని ఆశ సుమతి ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు.

## కమిషనర్‌ను సన్మానించిన జనసేన నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు కు నూతనంగా బదిలీ పై వచ్చిన మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డిని సోమవారం జన సైనికులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గౌస్, జన సైనికులు రామాజీ ప్రసాద్, మంచాల సంజీవ్, సుంకర మురళీ, మాదాసు మురళీ, విజయ్, నాగముని తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో భద్రతకు భరోసా



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులను కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# బలిజల్లో కాక!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

తెలుగుదేశం పార్టీ బలిజ సామాజిక వర్గ నేతలను వ్యూహాత్మకంగా దూరం పెడుతోందనే చర్చ ఇటీవల జోరుగా సాగుతోంది. గత ఎన్నికల్లో వాడుకొని ఆపై ప్రాధాన్యత ఇవ్వడం లేదని బలిజ నేతలు బలంగా నమ్ముతున్నారు. టీడీపీలోనే కొంత మంది నేతలు తమ పట్ల యూజ్ అండ్ త్రో పాలసీ అమలు చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. దీంతో బలిజ సామాజిక వర్గం మెల్లిగా టీడీపీకి దూరమయ్యే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఉమ్మడి కడప జిల్లాలో బలిజలు బలమైన సామాజిక వర్గంగా ఉన్నారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ వెంటే ఎక్కువగా నడుస్తున్నారు. నాటి బండారు రత్నసభాపతి, సుగవాసి పాలకొండ్రాయుడు, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య మొదలు.. ప్రస్తుత ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, సుగవాసి బాలసుబ్రమణ్యం, సుగవాసి ప్రసాద్‌బాబు, నందలూరు ఎద్దుల సుబ్బరాయుడు, కడపలో మాజీ మున్సిపల్ చైర్మన్ హరింద్రనాథ్, బి.హరిప్రసాద్, సీనియర్ నేత ఎస్‌వి.సుబ్బారావు (శంకరాపురం), సుధా దుర్గాప్రసాద్ రావు, మాజీ ఆర్టీసి రీజనల్ చైర్మన్ సాంబశివయ్య, మైదుకూరు పుల్లయ్య వంటి పేర్లు చెప్పవచ్చు. సామాజిక బలంతో రాజకీయాలను శాసించిన నేతలే. అయితే ఉమ్మడి జిల్లాలో బలిజ సామాజిక వర్గ నేతలు క్రమేపీ దూరం అవుతున్నారు. పార్టీకి ఎంతో కష్టపడి పనిచేస్తున్నా తమకు సరైన గుర్తింపు లభించడం లేదనే వారు నలిగిపోతున్నారు. పార్టీ పదవులు మొదలు నామినేటెడ్ వరకు బలిజలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో అవసరం తీరిపోయాక తమ సామాజిక వర్గ నేతలను టీడీపీలోని ఒక వర్గం నాయకులు రాజకీయంగా దెబ్బకొట్టేందుకు వ్యూహాత్మకంగా పొమ్మనలేక పొగపెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇటీవల జరిగిన సుగవాసి బాలసుబ్రహ్మణ్యం రాజీనామా వంటి ఘటనలను చూపుతున్నారు. అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత లేకుండా చేశారని చెబుతున్నారు. ఇప్పటికే చాలామంది ద్వితీయ స్థాయి బలిజ నేతలు టీడీపీ వీడి జనసేనలో చేరారు. మరికొందరు అదే దారిలో ఉన్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు, కీలకమైన ఓటు బ్యాంకు కలిగిన నేతలు అధిష్టాన వైఖరితో విసిగి మౌనంగా వ్యక్తిగత పనులకు పరిమితమయ్యారు. దీని ప్రభావము క్షేత్రస్థాయిలో పార్టీపై స్పష్టంగా కనిపిస్తోంది.వాస్తవానికి ఉమ్మడి కడప జిల్లాలో బలిజలకు బలమైన ఓటు బ్యాంకు ఉంది. జిల్లా కేంద్రమైన కడప, బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు వంటి అన్ని నియోజక వర్గాల్లో ఫలితాలను తారుమారు చేసే ఓటింగ్ సామర్థ్యం ఉంది. బద్వేల్ 60వేలకు ఓట్లు ఉండగా, కడపలో 45 నుంచి 53వేల మంది ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తదితర నియోజక వర్గాల్లో 30వేల మంది ఓటర్లు బలిజ సామాజిక వర్గానికి చెందిన వారున్నారు. ఒక్క కడప జిల్లాలోనే 3.18 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది గత ఎన్నికల నాటికంటే ముందు లెక్కలు. ఇవి ఇటీవల మరింత పెరిగాయి. ఇక రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటిలో వీరి ప్రభావం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే రాజంపేట పార్లమెంటు స్థానాన్ని గతంలో కాంగ్రెస్ పార్టీ సైతం ఈ సమాజిక వర్గానికే కేటాయించేది. టీడీపీ అందుకు తగ్గట్టు రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజక వర్గాలపై బలిజ సామాజిక బలంలో రాజకీయా వ్యూహాలు అమలు చేసేది. రైల్వేకోడూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, రాయచోటిలో సుగవాసి పాలకొండ్రాయుడు, రాజంపేటలో మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య వంటి నేతలు కీలకంగా వ్యవహరించేవారు. అదే ఒరవడిని ప్రస్తుతం ఆ సామాజిక వర్గ నేతలు కొనసాగించలేకున్నారు. పార్టీలు కూడా తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని బలిజ నేతల మనస్సుల్లో అసంతృప్తి గూడు కట్టుకుంది. తాము టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసమే కష్టపడి పని చేస్తున్నామని వారు గుర్తు చేసుకుంటున్నారు. అయినా పార్టీ పదవుల్లో.. ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తమకు గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తాము ఎన్నో త్యాగాలు చేసినా ఇటీవల నియమించిన నామినేటెడ్ పదవుల పంపిణీలో తమ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని గట్టిగా చెబుతున్నారు. ఈ విషయాన్ని టీడీపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళిన ఫలితం లేదని వారు వాపోతున్నారు. కొద్దిరోజుల క్రితం తీవ్ర మనస్తాపంతో సుగవాసి బాలసుబ్రమణ్యం పార్టీకి రాజీనామ చేయడంతో బలిజలు మరింత రగిలిపోతున్నారు. బలిజ సామాజిక వర్గ నేతలకు జరుగుతున్న అన్యాయంపై జోరుగా చర్చ జరుగుతోంది. దీని ఫలితంగా ఉమ్మడి జిల్లాలో రాజకీయ సమీకరణలు మారే సూచనలు కనిపిస్తున్నాయి.

### రంగంలోకి టీడీపీ అధిష్టానం..

ఉమ్మడి కడప జిల్లా బలిజ సామాజిక వర్గ నేతల అంసతృప్తి సెగలు టీడీపీ అధిష్టానానికి తాకాయి. మహానాడు తర్వాత రాయలసీమలో ముఖ్యంగా ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన, జరుగుతున్న పొరపాట్లను సరిదిద్దుకునేందుకు ఆ పార్టీ పెద్దలు ప్రయత్నాలు ప్రారంభించారు. సుగవాసి బాల సుబ్రమణ్యంను బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పనిలోపనిగా జిల్లాలోని బలిజ నేతలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జిల్లాలో ఒక్కసారిగా బలిజ నేతలు పార్టీకి దూరంగా ఉండటాన్ని టీడీపీ అధిష్టానం సీరియస్ గా పరిగణిస్తోంది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్ దీనిపై ఆరా తీసినట్లు పార్టీ వర్గాల సమాచారం. కొంత మంది బలిజ నేతలకు - పార్టీ అధిష్టానానికి గ్యాప్ పెంచే ప్రయత్నం చేయడంపై నారా లోకేష్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించిన లోకేష్ వేగంగా దిద్దుబాటు చర్యలు చేపట్టారు. టీడీపీ లోనే ఉన్నానన్న టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ఇప్పటికే స్పష్టం చేయగా, అయితే రాజీనామ చేసిన సుగవాసి బాలసుబ్రహ్మణ్యం నుంచి మరో పార్టీ మారే విషయంలో స్పష్టత లేదు. కాగా, కొంత మంది టీడీపీ నేతలు మధ్యవర్తిత్వం నడుపుతున్నట్లు తెలుస్తోంది. తద్వారా సుగవాసి కుటుంబం టీడీపీతోనే ఉందనే అభిప్రాయాన్ని బలిజల్లో కలిగించేందుకు అధిష్టానం ప్రయత్నిస్తోంది. త్వరలో బలిజ నేతలతో టీడీపీ అధిష్టానం సమావేశాన్ని నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# తల్లికి వందనం పై వైసీపీ విష ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని పిల్లలందరూ విద్యనభ్యసించి విద్యావంతులు కావాలన్నా లక్ష్యంతో చంద్రబాబు తల్లికి వందనం పథకం అమలు చేశారని చెప్పారు. రాష్ట్రఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం ద్వారా నగదు తల్లుల ఖాతాల్లో జమ చేశారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67. 27 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఈ పథకం ద్వారా నారా లోకేష్ జేబులోకి నగదు వెళ్లిందంటూ వైసీపీ నాయకుల విప్రచారానికి లోకేష్ దీటుగా బదులిచ్చారని ఆయన చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపై విష ప్రచారాల అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఒకటవ తరగతి చేరే పిల్లలనుండి ఇంటర్ చేరే విద్యార్థులకు తల్లికి వందనం అందిస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి గెలిచిన అనంతరం పెన్షన్ పెంచి రూ 4 వేలకు రెండు నెలల పెన్షన్ కలిపి రూ, 12000 ఇచ్చింది వైసీపీ నేతలు మరిచారా అని ఆయన నిలదీశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంటే వైసీపీ నాయకులకు మాటలు రావట్లేదన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం 42 లక్షల మంది పిల్లలకే అమ్మ ఒడి చేకూర్చి, ఎన్నో నిబంధనలు పెట్టి, కోతలతో కటాఫ్ చేసిందని, కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి లబ్ధి చేకూర్చిందని చెప్పారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం అమలవుతుందని, ఇప్పటికే దీపం పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందివ్వడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు.ఈనెల సూపర్ సిక్స్ పథకాల అమలుపై ఈనెల 23 నుండి కార్యక్రమాలు నిర్వహించి, వైసీపీని ప్రజలచే ఛీ కొట్టిస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో యువ నాయకులు శ్రావణ్ భరత్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

**అధికారులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరితో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

ఒంటిమిట్ట మండలానికి చెందిన వెంకటసుబ్బమ్మ తమ పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింప జేయాలని అభ్యర్తించారు. తొండూరు మండలానికి చెందిన శ్రీనివాసులు పంట నష్టపరిహారం ఇప్పించాలని అర్జీని సమర్పించారు. వేంపల్లి మండలానికి లక్ష్మీ నారాయణ తన భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, మెప్మా పిడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మారెడ్డి లతా రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలోని పార్టీలకతీతంగా 34 మంది బాధితులకు రూ. 26,41,434లు చెక్కులను మారెడ్డి లతా రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవార పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో వివిధ కారణాల రీత్యా అనారోగ్య పరిస్థితుల్లో వైద్యం కోసం ఆసుపత్రులలో డబ్బులు ఖర్చు చేసిన 34 మంది బాధితులు టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవిల దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన బీటెక్ రవి సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేయగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 34 మంది బాధితులకు రూ. 26,04,434లు మంజూరైంది. అందుకు సంబంధించిన చెక్కులను బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి తెలుగుదేశం కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తా

### వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు పఠాన్ రహంతుల్లా అన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పదవిపై నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాతో పాటు నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపి అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతానని, అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం గొప్పలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేవలం పెన్షన్ పెంపు, అలాగే నిబంధనలతో కూడిన తల్లికి వందనం పథకం తప్ప మిగిలిన హామీలు అమలు చేయలేదన్నారు. ఈ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వైఎస్ఆర్సీపి అధినేత వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేంపల్లె మండల నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వైఎస్ఆర్సీపి రైతు విభాగ కార్యవర్గ సభ్యుడిగా కృష్ణారెడ్డి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం కార్యవర్గ సభ్యుడిగా ఎల్.ఎన్ కృష్ణారెడ్డి నియామకం అయ్యారు. ఇటీవల ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ కమిటీలను నియమించారు. రైతు సంక్షేమం కోసం పాటుపడతానని, రైతులకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో పదవి అవకాశం కల్పించిన వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, వైఎస్ కొండారెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**యువజన కార్యదర్శిగా...**

చక్రాయపేట మండలానికి చెందిన యువనేత లోమడ రామాంజనేయరెడ్డి వైఎస్ఆర్సీపి జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ఈ పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి మంగళవారం ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరం

### ప్రముఖ ల్యాపరోస్కోపిక్ సర్జన్ డా.ప్రమోద



కడప టౌన్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ప్రతి మంగళవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ల్యాపరోస్కోపిక్ సర్జన్, సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ వై.ప్రమోద తెలిపారు. సోమవారం మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. సంతానం లేక బాధపడుతున్న దంపతులకు డాక్టర్ కన్సల్టేషన్ పూర్తిగా ఉచితమన్నారు. తమ వంతు సామాజిక బాధ్యతతో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని కడప లో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంతాన లేమితో బాధ పడుతున్న దంపతులకు ఉచితంగా కౌన్సిలింగ్ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. శిబిరానికి సంతానలేమి దంపతులు తమ వెంట పాత రిపోర్టులను తీసుకురావాలన్నారు. ఈ శిబిరంలో మహిళలకు ఉచితంగా బేస్ లైన్ స్కానింగ్ చేస్తామన్నారు. అలాగే పురుషులకు ఉచితంగా వీర్యకణాల పరీక్ష చేస్తామని చెప్పారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9347607515 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

# ఉన్నత విద్యకు ఉరి వేయడం శోచనీయం

### ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి అనుమతి పొందాలి
### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

వేంపల్లె మేజర్‌న్యూస్: వైకాపా, టిడిపి కూటమి ప్రభుత్వాలు ఉన్నత విద్యకు ఉరి వేయడం శోచనీయమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇబీసి తదితర వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు మెరుగైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన, కార్పొరేట్ స్థాయి ఉన్నత విద్యను అందించేందుకు 2008 ఏడాది ఉమ్మడి రాష్ట్రంలో డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తించేదని, దీంతో కొన్ని లక్షల మంది ఉన్నత చదువులు చదివారన్నారు. అలాగే ఉన్నత ఉద్యోగాలతో, ఉన్నత ప్రమాణాలతో జీవిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఈ పథకాల పేర్లు మార్పు చేసి, పీజీ విద్యార్థులకు వర్తించవని జీఓ 77 జారీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ జీఓ ని రద్దు చేయకుండా ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ డబ్బులు చెల్లించలేదని, కళాశాలలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. అంతేకాకుండా కోర్సు పూర్తి అయిన ప్పటికీ విద్యార్థులు సర్టిఫికేట్ పొందలేని స్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్న బకాయిలను చెల్లించాలని, జీఓ 77 ని రద్దు చేసి పీజీ విద్యార్థులకు కూడా పథకాలు వర్తింప చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ ఫైనార్ట్స్ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి పొందాలన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతతో ఢిల్లీలోని సర్ గంగారాం ఆసుపత్రిలో చేరారని, త్వరగా కోలుకోవాలని భగవంతున్ని తులసిరెడ్డి ప్రార్థించారు.

# ఎస్పీజీ చర్చిలో జర్నలిస్టులకు సన్మానం



కలసపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలసపాడులో ఉన్న పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయంలో చర్చి ఆరాధన అనంతరం ఉపాధ్యాయులు జె.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బద్వేల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జింక జాని సుందరం, సమ్మెట అనిల్ కుమార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కు ఘనంగా సన్మానం చేశారు. దేవాలయ చరిత్ర బ్రోచర్ ను కె.జె.ప్రవీణ్ పలువురికి అందించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్. ఆనంద కుమార్ బాబు, రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్ బాబు, బేబీ సరోజ, శ్రీనివాస్ పాల్, రవి క్రీస్తుధారి, ప్రసన్న, స్వరూప, సలోమి, క్రిష్టఫర్, కిషోర్, సత్యం, బద్వేల్ సిఎస్ఐ సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పూజ ఇంటర్నేషనల్ స్కూల్ డీన్ అని చెప్పుకుంటున్న గణేష్ రెడ్డిపై చర్యల కొరకు కడప కలెక్టరేట్ ఎదుట ధర్నా

### అనంతరం జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ గారికి వినతి




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఈరోజు విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు లోని చౌడూరు దగ్గర గల పూజ ఇంటర్నేషనల్ స్కూల్ డి అని చెప్పుకుంటున్న గణేష్ రెడ్డిపై చర్యల కొరకు కడప కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, పేద విద్యార్థుల కోసం అనాధల కోసం ఎయిడ్స్ పేషంట్ల కోసం రాజా రెడ్డి గారు దాడీ హోమ్ మరియు పూజ ఇంటర్నేషనల్ స్కూలు స్థాపించారని పలువురు అనాధల ఉన్నత చదువులకు భవిష్యత్తుకు తోడ్పడ్డారని, అటు తర్వాతరాజా రెడ్డి గారి హత్య తర్వాత , స్కూల్ డీన్ అని చెప్పుకుంటున్న గణేష్ రెడ్డి పలు అసాంఘిక కార్యకలాపాలలో భాగస్వామి అయినందువలన ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఇతని మీద పలు కేసులు నమోదయి ఉన్నాయని , ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదు అయి ఉన్నాయని ,ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పిన విషయంలో కూడా ఇతని మీద ఫిర్యాదులు ఉన్నాయని, ఇతను పూజ స్కూల్ నందు తిష్ట వేసి పూజ స్కూల్ ప్రతిష్టను దెబ్బతీస్తూ స్కూల్ ఆస్తులను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ ఉన్నాడని , ఎవరైనా ప్రశ్నిస్తే స్కూలు ఆవరణలోనే దాడి చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నాడని, ఈ విషయాలన్నిటిమీద జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ గారికి వివరించడం జరిగిందని త్వరలో ఈ విషయంపై చర్యలు ఉంటాయని ఆశిస్తున్నామని నాయకులు తెలియజేశారు. ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులకు ఈ విషయం చేరవేసామని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి గారిని మరియు లోకేష్ గారిని పవన్ కళ్యాణ్ ని కూడా త్వరలో కలవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# సోషల్ మీడియా విభాగ కమిటీ కార్యదర్శి పవన్ కుమార్ నియామకం

### పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తా
### వైఎస్ జగన్, వైఎస్ అవినాష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు



పులివెందుల మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తానని సోషల్ మీడియా విభాగ కమిటీ కార్యదర్శి పవన్ కుమార్ అన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మళ్లీ మరోసారి నియామకం అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ జిల్లాతో పాటు నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపి అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతానని, అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తామని, గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం గొప్పలు తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కేవలం పెన్షన్ పెంపు, అలాగే నిబంధనలతో కూడిన తల్లికి వందనం పథకం తప్ప మిగిలిన హామీలు అమలు చేయలేదన్నారు. ఈ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వైఎస్ఆర్సీపి అధినేత వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నన్ను నమ్మి నాకు మరింత బాధ్యతను ఇచ్చిన పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులుగా చల్లా సునీల్ కుమార్



**వేముల,మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్.కడప జిల్లా వైయస్ఆర్‌సిపి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులుగా వేముల మండలం బచ్చయ్యగారిపల్లికి చెందిన వేముల మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ కుమారుడు చల్లా సునీల్ కుమార్‌ను మాజీ ముఖ్యమంత్రి, వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆశీస్సులతో నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులు గా నియమితులు అయిన చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన విభాగ కమిటీ కార్యనిర్వహక సభ్యులుగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి,వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కి,కడప జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి,వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివరెడ్డి కి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని,రాబోయే 2029 ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా సమన్వయంతో పని చేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేలా కృషిచేస్తాం అన్నారు.

## ప్రజా సమస్య పై స్పందించిన అధికారులు

### తక్షణమే రోడ్డు పై నిలిచిన మురుగునీరు తొలగింపు

సూర్య కథనానికి స్పందన




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పై మండల అధికారులు తక్షణమే స్పందించారు.మండలంలోని బయనపల్లి గ్రామంలోని వడ్ల మెషిన్ ఎదురు వీధిలో మురుగు నీరు రోడ్డు పై నిలిచి ఉండటం వల్ల స్థానికులు అవస్థలు పడుతుండడంతో సమస్య పై సూర్య దినపత్రికలో "ప్రజా సమస్యలు పట్టించుకోరా?" అనే శీర్షిక ప్రచురించిన సంగతి పాఠకులకు విదితమే ఈ శీర్షిక పై తక్షణమే స్పందించిన అధికారులు డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు సమక్షంలో సర్పంచ్ తుంగా చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం మురుగు నీరు తొలగించి శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు.ఈ సందర్భంగా సమస్యను పరిష్కరించడంతో స్థానికులు డిప్యూటీ ఎంపిడిఓకు, అధికారులకు,సర్పంచ్‌కు ధన్యవాదములు తెలిపారు.

## నూతన తహసీల్దారుగా యేమిరెడ్డి సంజీవరెడ్డి పదవీ బాధ్యతలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల నూతన తహశీల్దార్‌గా యేమిరెడ్డి సంజీవరెడ్డి సోమవారం తహసీల్దార్ కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న అక్బుల్ బాష జమ్మల మడుగు రెవిన్యూ డివిజన్ ఆఫీసులో ఏవో గా బదిలీ పై వెళ్లగా జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ ఆఫీసులో ఏవో గా విధులు నిర్వహిస్తున్న సంజీవరెడ్డి దువ్వూరు తహసిల్దార్ గా బదిలీపై వచ్చారు. సంజీవరెడ్డి సోమవారం తహసిల్దార్ అక్బుల్ భాషనుంచి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి మండల అభివృద్ధికి కృషి చేస్తామని, సమస్యలను పరిష్కరించుటకు తమ వంతు కృషి చేస్తామని అందరూ అధికారులతో చర్చించి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామన్నారు. తహసిల్దార్ ను డిప్యూటీ తహసిల్దార్లు వేణుగోపాల్, కరిముల్లా,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, సీనియర్ అసిస్టెంట్ వెంకటసుబ్బారెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు మానస, చాందిని, వీఆర్వోలు, వీఆర్ఏలు, రేషన్ డీలర్లు, రాజకీయ నాయకులు, తహసిల్దార్ ను కలిసి అభినందనలు తెలిపారు.

## అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తా

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు మండల పరిశీలకుడు ఖాదర్ భాష పిలుపు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పై నడిపించడమే మాధ్యేయమని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మండల పరిశీలకుడు ఖాదర్ భాష పేర్కొన్నారు. సోమవారం కలసపాడులో టిడిపి మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి గృహములో మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో కంటే కలసపాడు అన్ని రంగాలలో అభివృద్ధికి నోచుకో లేదని అవేదనవ్యక్తం చేశారు. ఈ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని. పార్టీ కోసం కష్టపడిన నాయకులకు.ప్రతి కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని మన టిడిపి పార్టీని మనమందరం కలిసి అభివృద్ధి బాటలో నడిపిద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మండలం టిడిపి నాయకులు రమణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలసపాడు మండల టిడిపి అధ్యక్షులు జి వెంకటరామిరెడ్డి మండల టిడిపి నాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి సలీం నారాయణ నవీన్ వెంకటేశ్వర్లు రామ సుబ్బారెడ్డి గురప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగ సాధన దినచర్యగా చేయాలి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రతినిత్యం ఆరోగ్య జాగ్రత్తలపై యోగ సాధన దినచర్యగా అలవర్చుకుంటే ఆరోగ్యంగా జీవించగలరు యోగ గురుజి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమంలో యోగా గురువు వెంకట రామిరెడ్డి తో కలిసి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి యోగా గురించి తెలియజేసి తన మున్సిపల్ సిబ్బందితో కలిసి పలు యోగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా కార్య నిర్వాహక సభ్యునిగా ముల్లా బిలాల్



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** కడప జిల్లా సోషల్ మీడియా కార్య నిర్వాహక సభ్యుడిగా సింహాద్రిపురానికి చెందిన ముల్లా బిలాల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ముల్లా బిలాల్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ముందుగా జగన్మోహన్ రెడ్డికి ఎంపీ అవినాష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, తనపై నమ్మకం ఉంచి పదవికి శక్తి వంచన లేకుండా, పార్టీ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవలో ఎమ్మెల్యే ,కలెక్టర్



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు త్రికాలజ్ఞాని భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని సోమవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దర్శించుకున్నారు. వీరికి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదలను అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదవ తరం మునిమనవడు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని సన్మానించారు. ఆయన వెంట ఆర్డిఓ చంద్రమోహన్, ఎస్సై శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎస్సార్ శ్రీనివాస్ రెడ్డి, పోలిరెడ్డి, కానా మల్లికార్జున రెడ్డి పూజా శివయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



## రానున్న వర్షాకాలంలో డ్రైనేజీ కాలువలవల్ల ప్రజలు ఇబ్బంది గురి కాకుండా చూడాలి..!

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రానున్న వర్షాకాలం దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు డ్రైనేజీ సమస్యల వల్ల ఇబ్బందులు గురికాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా ప్రణాళికాబద్ధంగా కూడికలు తొలగిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు మరియు ప్రజా ప్రతినిధుల సూచనలు ఆచరణలోకి తీసుకొని వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని బద్వేల్ పురపాలక సంఘం నందు వివిధ పరిసర ప్రాంతాలలో పెద్ద డ్రైనేజ్ కాలువలను గుర్తించి జెసిబి ద్వారా డ్రైనేజీ కాలువలు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి కాలువలో నిండిన చెత్త చదరాన్ని తొలగించి మురికినీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టామన్నారు.

# ఒకటిన్నర కిలో బరువు గల పుట్టగొడు



**తొండూరు మేజర్ న్యూస్** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల గ్రామంలో గోటూరులో పుట్టగొడుగు ఒకటిన్నర కిలో గల పుట్టగొడుగు లభ్యము ఏమైంది. గోటూరు గ్రామంలో ప్రతి ఏటా వర్షాలు కురిస్తే పుట్టగొడుగులు విరివిగా దొరుకుతాయి. ఆ ప్రాంతంలోని పేద సన్నకారు రైతులు వాటిని సేకరించి కిలో 400 నుంచి 500 రూపాయలకు విక్రయించేవారు. పుట్టగొడుగులు వీరయ్య కి ఇంతటి బరువు గల పుట్టగొడుగు ఈ గోటూరు ప్రాంతంలో ఇంతవరకు ఎన్నడూ చూడనంతనే ఒకటిన్నర కిలో బరువు ఉన్న ఇంత పెద్ద పట్టుకొడుకులు ఎప్పుడు చూడలేదన్నారు. దానిని తొండూరు మండలం మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారుల చెంతకు చేర్చి చూపించడం జరిగిందన్నారు.

# స్కూల్లు, కాలేజీలలో అధిక ఫీజులు వసూల్ వస్తే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తాం

**పులివెందుల మేజర్ న్యూస్** ఏఐఎస్ఏ పులివెందుల కమిటీ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులతో ఇష్టా గోష్టి నిర్వహించిన సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య ఏఐఎస్ఏ పట్టణ నాయకులు దినేష్, నరేష్ కుమార్‌లు స్కూల్లు, కాలేజీ లలో అధిక ఫీజులు వసూల్ వస్తే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తాం అని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఏఐఎస్ఏ పులివెందుల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేటు పాఠశాలల పర్యవేక్షణ సందర్భంగా విద్యార్థుల ఫీజుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ప్రైవేటు చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదని ఈ సందర్భంగా తెలిపారు. నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నప్ప టికీ ఫీజుల విషయములో తల్లిదండ్రులు మానసిక ఆందోళనకు చెందుతున్నారని, తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారము ఫీజులు వసూలు చేయాలని, దానితోపాటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బాలికలకు ప్రత్యేక అవసరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. భవిష్యత్తులో ఏ ప్రైవేటు విద్యాసంస్థలోనైనా ఫీజుల కోసం వేధింపులు జరిగిన, అధిక ఫీజులకు పాల్పడిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఉద్యమిస్తుందని హెచ్చరించారు.. స్కూళ్లలో,కాలేజీలలో ఆయన పాల్గొన్నారు. పుస్తకాల పైన దోచుకోవడం జరుగుతుంది, అడ్మిషన్‌ల కోసం తల్లిదండ్రులకి కాల్ చేసి



బలవంతంగా మా స్కూళ్ళలో చేరండి అని చెప్పడం జరిగింది. ఇలా జరిగితే ఏఐఎస్ఏ నాయకత్వాన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనకు దిగుతా మని హెచ్చరించారు. ఎంఈఓ పుస్తకాలపైన, అడ్మిషన్ ఫీజుల పైన, తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్కూలు పైన అండ్ కాలేజీల అడ్మిషన్ అండ్ పుస్తకాలపైన తనిఖీ చేయడం జరిగింది.అదే విధంగా తల్లితండ్రులు స్కూళ్ళలో జరిగే అడ్మిషన్ ఫీజుల గురించి ఏఐయస్ఏ అసోసియేషన్ తో మాట్లాడడం జరిగింది.

# స్వచ్ఛ భారత్ గ్రామీణ కార్యక్రమం సిబ్బందికి ప్రభుత్వ పథకాల లబ్ధిని అందించాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి సోమవారం కడపలోని ఇందిరా భవన్లో మీడియాతో మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ (గ్రామీణ) కార్యక్రమంలో పనిచేస్తున్న శ్రామికుల కృషిని గుర్తించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందించాలని ప్రభుత్వాలను కోరారు. స్వచ్ఛ భారత్ సిబ్బంది నెలవారీ స్థూల జీతం రూ.13,000 కాగా, అందులో నుండి ఈఎస్ఐ, ఈపీఎఫ్ నిమిత్తం డిడక్షన్లు కట్ చేసిన తర్వాత వారికి రూ.11,342 మాత్రమే చేతికి వస్తోందన్నారు. నేటి పరిస్థితుల్లో జీవన వ్యయం రోజురోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ మొత్తంతో బతకటం చాలా కష్టంగా మారింది" అని పేర్కొన్నారు. రూ.13000 జీతం తీసుకోవడం వల్ల ప్రభు త్వ పథకాలకు సంబంధించి అనర్హులయ్యా రన్నారు. రాష్ట్ర



కేంద్ర ప్రభుత్వాలు ఈ శ్రామికుల సమర్పిత సేవలను గుర్తించి, సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ వంటి పథకాల ద్వారా వారికి పూర్తి రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

# వైసీపీ చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దు

## తెలుగు యువత జిల్లా కార్య నిర్వహక కార్యదర్శి ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి

**చెన్నూరు మేజర్ న్యూస్:** తల్లికి వందనం పథకం అమలు పై వైసీపీ చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని తెలుగు యువత జిల్లా కార్యనిర్వ కార్యదర్శి ఆవుల పవన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లికి వందనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తల్లి వందనం డబ్బులు కొందరికే పడ్డాయని చేస్తున్నటువంటి విష ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన మాట మేరకు ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేశారన్నారు. తెలుగుదేశం కార్యకర్తల కంటే ముందే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తల్లికి వందనం పథకం లబ్ధి చేకూరిందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఇంట్లో ఒకరికే అమ్మ ఒడి అమలు చేసి ఇచ్చారని కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకం అందిందని ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని మరొకసారి రుజువైందన్నారు.పాఠశాలల ప్రారంభంలోనే తల్లికి వందనం అమలుతో పేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పాటు అందించి వారి చదువులకు భరోసా కల్పించిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం అందరికీ అందడంతో విద్యార్థుల తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేయడం చూసి ఓర్చుకోలేక విష ప్రచారాన్ని చేస్తుందని వైసీపీ ఇప్పటికైనా విష ప్రచారాన్ని మానుకోవాలన్నారు.అనంతరం బీసీ సెల్ జిల్లా అధికార



ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందన పథకం కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తుందని ప్రతి తల్లి కళ్ళల్లో ఆనందాన్ని గ్రహించామన్నారు.అంతే కాకుండా మా ప్రియతమ నాయకుడు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చెన్నూరు మండలానికి వివిధ అభివృద్ధి పనుల కోసం కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తూ మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.

# రైతు వ్యతిరేక నీతి అయోగ్ ప్రతిపాదనలు

## జన్యుమార్పిడిఉత్పత్తులు అవసరం లేదు

## బి కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు సహదేవ రెడ్డి



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై సుంకం తగ్గించాలని నీతి ఆయోగ్ ప్రతిపాదనలు రైతులకు వ్యతిరేకంగా ఉన్నాయని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి ఒక ప్రకటనలో ప్రశ్నించారు నీతి అయోగ్ చేసిన సిఫారసులో రైతులు దేశానికి అనుకూలంగా లేని విధంగా ప్రతిపాదనలు చేయడం జరిగింది అన్నారు భారతదేశం అమెరికా చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్యం (ఎఫ్ టిఏ) ఒప్పందం ప్రకారం బియ్యం మిరియాలు సోయా నూనె రొయ్యలు టీ కాఫీ పాడి పరి శ్రమ ఉత్పత్తులు కోళ్లు యాపిల్స్ బాదం పిస్తా మొక్కజొన్న జున్ను మార్పిడి సోయా ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని సూచించింది అన్నారు అమెరికా సుంకం విధానానికి నీతి ఆయాగ్ ఎందుకు లొంగుతున్నదని అన్నారు నూనె గింజల విషయంలో స్వావ లంబన కోసం ప్రభుత్వం కృషి చేస్తూ ఉంటే నూనె దిగుమతులపై సుంకం తగ్గించడం విరుద్ధమైన చర్య అన్నారు అమెరికా ద్వారా జన్యు ఉత్పత్తి అయిన మొక్కజొన్న దిగుమతి సిఫారసు మన దేశ మొక్కజొన్న చెరుకు రైతులకు తీవ్ర నష్టం కలిగించే చర్య అన్నారు జున్ను మార్పిడి ఉత్పత్తులను మన దేశ రైతాంగం వ్యతిరేకిస్తున్నది అన్నారు నీతి అయోగ్ అమెరికా ఒత్తిళ్లకు లొంగన వసరం లేదన్నారు దేశంలో చిన్న రైతులే ఈ సమస్యకు పరిష్కారం చూపగలుగుతారన్నారు జన్యు విత్తనాలతో అవసరం లేకుండానే మన దేశ అవసరాలకు పంటను అందించగల సామ ర్థ్యం మన రైతాంగానికి ఉందన్నారు ఈ విషయంలో నీతి అయోగ్ నమ్మకం లేకుంటే కేంద్ర ప్రభుత్వమే సమీక్ష చేసే పని చేపట్టా లన్నారు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానాన్ని ముందుకు తీసుకొని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు ఈ విషయాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ నాయకత్వం ప్రధాన కార్యదర్శి మోహిని మోహన మిశ్రా ద్వారా తీసుకు వెళ్లడం జరిగిందన్నారు

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఐ.యు.ఎం.ఎల్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ అలిషేర్

**కడప టౌన్ మేజర్ న్యూస్:** కడప నగరంలో ఉన్న మట్టి పెద్దపులి సమీపంలో ఉన్న ఐ. యు.ఎం.ఎల్ పార్టీ జిల్లా కార్యాలయం నందు సోమవారం నూతన సభ్యులను పార్టీ లో ఆహ్వానించే కార్యక్రమం నిర్వహించారు. ఐ.యు.ఎం.ఎల్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ అలిషేర్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారిలో ఎజాస్ అలీ ఖాన్, నిలోఫర్, నూర్, ఖదీర్, హరీష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా షేక్ అలీ షేర్ మాట్లాడుతూ ముందుగా పార్టీలో చేరిన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడిన వారికి ఉన్నత స్థానం ఉంటుందన్నారు. ప్రజల కోసం సేవ చేసి పార్టీకి మంచి పేరు తేవాలని వారు సూచించారు. పార్టీలో యువత చేరడం చాలా సంతోషంగా



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కడప టౌన్ ప్రెసిడెంట్ గౌస్, కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సరస్వతి తదితరులు పాల్గొన్నారు

# అన్న దాత సుఖీభవ ఈకేవైసి నమోదును పరిశీలించిన ఏఓ, రమేష్



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో జరుగుతున్న అన్న దాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతుల ఈకేవైసి, నమోదు ప్రక్రియ ను మండల వ్యవసాయ అధికారి రమేష్ లింగాల రైతు సేవా కేంద్రలో పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధి కారి రమేష్ మాట్లడుతూ అన్న దాత సుఖీభవ పథకానికి మండల వ్యాప్తంగా 6777 మంది రైతులు అర్హులుగా ఉన్నారు. ఇందులో 6635 మంది రైతులు ఈ కే వై సి,,కూడా పూర్తి అయింది. పెండింగ్ ఉండే రైతులు ఈ నెల 18వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని తెలిపారు. అలాగే అన్న దాత సుఖీభవ పథకానికి కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని ఆ జాబితా అంత కూడా రైతు సేవా కేంద్రలలో చూసుకోవాలని తెలియచేశారు. కార్యక్రమంలో లింగాల రైతు సేవా కేంద్ర సిబ్బంది విక్టోరియా రాణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రోజూ యోగ సాధన చేయాలి



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్రతి రోజు ఆరోగ్య జాగ్రత్తలపై యోగ సాధన దినచర్యగా అలవర్చుకుంటే ఆరోగ్యంగా జీవించగలరని ఎంపీడీవో వెంకటరమణ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా చిలంకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ మెంబర్‌గా ఎన్నికైన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని నాగదస్తగిరి రెడ్డి హాస్పిటల్ నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యం లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెం ట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్య క్షులు కొడవటికంటి నాగరాజు వారు మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న మెడికల్ కళాశాలలు నర్సింగ్ కళాశాల లో చదువుతున్న బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వారి యొక్క అభివృద్ధికి ప్రభుత్వ కళాశాల అభి వృద్ధికి కృషి చేయాలని వారు తెలియ జేశారు, ఈ సందర్భంగా డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్యరంగంలో ప్రజల కోసం తీసుకోవలసిన చర్యలపై విద్య వైద్యం లో తీసుకురావాల్సిన మార్పుల పైన నిరం తరం కృషి చేస్తానని వారు తెలియ జేశారు కార్యక్రమంలో ఆర్గనైజేషన్ నాయకులు నాయక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో రైతు మృతి..!

## మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐ.బయన పల్లె గ్రామానికి చెందిన బొందెల రాంబాబు (36) అనే విద్యుదా ఘాతంతో మృతి చెందినట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. సోమ వారం ఉదయం తన పూల తోట దగ్గరికి వెళ్ళగా పొలానికి నీరు పెట్టేందుకు మోటార్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలి అక్కడికక్కడే పడిపోయాడన్నారు. చుట్టుపక్కల వారు చూసి హుటా హుటిన ఖనంద్యాల జిల్లా చాగలమర్రి లోని కేరళ హాస్పిటల్ కి తర లించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య రాధా, ఇద్దరు కుమారులు అభిరామ్, హర్షిత్ ఉన్నారు. ఇంటి యజమాని చనిపోవడంతో దిక్కులేని వారయ్యారని కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. మృతదేహం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు.

# వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎలిచెర్ల నాగ సుబ్బారెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.**కాశి నాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన నాగ సుబ్బారెడ్డి నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. యువకుడు ఉత్సాహవంతుడు అయిన నాగ సుబ్బారెడ్డిని నియమించడం హర్షనీయం అని పలువురు వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో జరుగు తున్న రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పార్టీకి విధేయ తగా కష్టపడి పనిచేసే వారికి పదవులు తప్పక వస్తాయన్నారు. అనంతరం నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నాకు అప్పగించిన ఈ బాధ్యతలను వమ్ము చేయకుండా నిర్వర్తిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి, బూత్ కన్వీనర్ల నియోజకవర్గ సమన్వయకర్త రమణారెడ్డి, కాశి నాయన మండల జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, రాజీవ్ భాషా, గురివి రెడ్డి కృష్ణారెడ్డి చాపాటి నారాయణరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపోయిన రైతులకు వెంటనే న్యాయం చేయండి

## చాపాటి రామ సుధాకర్ రెడ్డి



చాపాడు మేజర్ న్యూస్ : అక్టోబర్ 2023 నుండి దాదాపు 18నెలలు ఏపీఎస్పీడీసీఎల్ చాపాడు అసిస్టెంట్ ఎలక్రికల్ ఇంజనీర్ ఇంచార్జ్ గా వ్యవహరించిన బి.సాయి ప్రసాద్ మండలానికి చెందిన రైతులను నమ్మించి తీవ్రంగా మోసం చేశాడని. రైతుల నుండి ఫోన్ పే మరియు నగదు ద్వారా హైటెక్ విధానంలో డబ్బులు వసూలు చేసి ఎలక్ట్రికల్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్లు, వీటి రిపేర్లు, ఎలక్ట్రికల్ లైన్స్ లాగడం, కొత్తగా సర్వీస్ కనెక్షన్ ఇవ్వడం, సర్వీస్ కనెక్షన్ల పేర్లను మార్చడం ఇలా ఎన్నో రకాల పనులకు రైతుల నుండి లక్షలాది రూపాయలను ఇటు ఫోన్ పే ద్వారా అలాగే నగదు రూపంలో తీసుకొని ఇవన్నీ ఏపీఎస్పీడీసీఎల్ అకౌంట్లో జమ చేయకుండా రైతులను నమ్మించి మోసం చేశాడని.కానీ అతని హయాంలో కేవలం తాత్కాలికంగా పనులను చేసినట్టు రికార్డులను సృష్టించి, రికార్డులను మార్చి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేశాడన్నారు. ప్రస్తుతం అతను సస్పెన్షన్ లో ఉన్నాడు. సోమవారం చాపాడు సబ్ స్టేషన్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీఎస్పీడీసీఎల్ జె. శ్రీకాంత్ ఎంక్వయిరీ నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 60 మంది రైతులు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని అతను చేసిన మోసాన్ని లిఖిత పూర్వకంగా డిఈఈ శ్రీకాంత్‌కు అందించారు. కాంగ్రెస్ పార్టీ ఆ అవినీతి అధికారి ద్వారా మోసపోయి, నష్టపోయిన రైతుల పక్షాన పోరాడుతుందని తెలియజేస్తూ లిఖితపూర్వకంగా అర్జీ ఇవ్వడమైనది .కేవలం ఒక ఏఈనే ఇన్ని అక్రమాలు చేయగలుగుతాడా లేక దీని వెనక ఉన్నతాధికారులు ఎవరైనా ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు . ఇన్ని అక్రమాలు చేస్తూ దాదాపు ఒకటిన్నర సంవత్సరం అతను ఎలా కొనసాగాడని కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రశ్నించారు. రైతులందరూ ఆ అసిస్టెంట్ ఇంజనీర్ కు అమౌంట్ ను నగదు ద్వారా గాని ఫోన్ పే ద్వారా గాని చెల్లించారు కాబట్టి ఆయా పనులను వెంటనే పై అధికారులు పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. మళ్లీ డిపాజిట్ కట్టమని ఏ ఒక్క రైతును కూడా డిమాండ్ చేయకూడదని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను కోరారు. ఈ స్కామ్‌లో ఆ అసిస్టెంట్ ఇంజనీర్ పైన అలాగే ఇందులో ప్రత్య క్షంగా గాని పరోక్షంగా గాని భాగస్వాములైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ర్యాలీలకు ముందస్తు పర్మిషన్ తప్పనిసరి : డిఎస్‌పి



కడప క్రైమ్ – మేజర్ న్యూస్ కడప నగరంలో వివిధ సమస్యల దృష్ట్యా ఏవైనా ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిం చేందుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కడప నగరంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయ కులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. కనీసం వారం రోజుల ముందు కార్యక్రమం నిర్వహించే పరిధిలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించి చేయబోయే కార్యక్రమం గురించి తెలుపుతూ, అక్కడ ఒక అప్లికేషన్ తీసుకొని, దాన్ని పూరించి ఆ అప్లికేషన్ తోటి కడప డీఎస్పీ ఆఫీసును సంప్రదించాలని సూచించారు. ఎవరైనా గానీ ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించిన ఎడల, వారిపై భారతీయ న్యాయ సంహిత, పోలీస్ యాక్ట్ మేరకు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జూలై నుండి పాఠశాలలపై నిత్య పర్యవేక్షణ

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జూలై నెల నుండి ప్రతి పాఠశాలలో అధికారులు పర్యటిస్తారు పర్యటనలలో ప్రధానంగా పరిశీలించే అంశాలు: అకడమిక్ క్యాలండర్ ప్రకారం సిలబస్ ఫాలోఅవుతున్నారా? లేదా?

ఉపాధ్యాయుల బోధన విధానం – ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన ఎలా చేస్తున్నారు, టీచెల్ టీచర్ హ్యాండ్ బుక్ చూస్తారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు – పిల్లల సాంకేతిక విద్యా నైపుణ్యాల స్థాయి ఏ మేరకు ఉంది, స్టూడెంట్ అసిస్టెంట్ బుక్ పరిశీలిస్తారు. పియం–పోషణ్ (ఎండిఎం) అమలు – మధ్యాహ్న భోజన పథకం పాఠశాలల్లో సక్రమంగా అమలు అవుతోందా?
నోట్ బుక్స్ పంపిణీ – విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సరఫరా అయ్యాయా లేదా?
యూనిఫాంలు పంపిణీ – యూనిఫాం విద్యార్థులకు అందించారా లేదా?
(పరిశుభ్రత)–పాఠశాలలో శుభ్రత పరిస్థితులు ఎలా ఉన్నాయి?
(తాగునీరు) తాగునీరు సౌకర్యం ఉందా లేదా అన్నది పరిశీలిస్తారు.

ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల సిబ్బంది వీటిపై పూర్తిస్థాయి సమాధానం చెప్పగలిగే విధంగా సిద్ధంగా ఉండాలి. విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

# మహిళలకు శక్తి యాప్ అవగాహన



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల టౌన్ లోని మహిళలకు శక్తి యాప్ గురించి, మహిళల భద్రత గురించి వివరించి శక్తి యాప్ యొక్క ఉపయోగాలు గురించి వివరంగా తెలియజేసి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించిన మహిళ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు అవగాహన కల్పించాయి. ఈ కార్యక్రమంలో మహిళలు మహిళా పోలీసులు పాల్గొన్నారు

# డాక్టర్ వరుణ్‌కు సన్మానించిన బీజేపీ నాయకులు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ వరుణ్ వరుణ్ కుమార్ రెడ్డి ఎన్టీఆర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులుగా నియమితులైన సందర్భంగా సోమవారం ఆయనను కలిసిన భాజపా నాయకులు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యసేవలో నిజాయితీగా నిరాడంబరంగా వైద్య సేవలు చేస్తున్నటువంటి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి సామాజికంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ తలలో నాలుకలా ఉన్నటువంటి వ్యక్తి అని, అలాంటి వ్యక్తికి ఈ అవకాశం లభించడం ప్రొద్దుటూరు వాసులందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు భాస్కర్ రెడ్డి శివకుమార్ యాదవ్ పరమేశ్వరరావు ముత్యాల శ్రీశ్రీ హరికృష్ణ విద్యా మందిర్ రామచంద్రయ్య తదితరాలు పాల్గొన్నారు.

# హెూమ్ గార్డు కుటుంబానికి రూ.5.15 లక్షల ఎక్స్ గ్రేషియా

**కడప క్రైమ్ – మేజర్ న్యూస్** జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూమ్‌గార్డుగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన రఘు వర్మ కుటుంబానికి ఎస్పీ అశోక్ కుమార్ రూ.5.15 లక్షల ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. రఘువర్మ సతీమణి కె.విజయమేరి కి జిల్లా ఎస్.పి గారు ఎక్స్ గ్రేషియా చెక్కును అందచేశారు. హెూంగార్డుల సంక్షేమంలో భాగంగా ఈ మొత్తాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి దివంగత హెూంగార్డు కుటుంబ యోగక్షేమాలు విచారించారు.



అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి(ఏ.ఆర్) బి.రమణయ్య, ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు చిలంకూరు ఐసిఎల్‌లో విచారణ చేపట్టిన ఆర్డీవో





**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య చిలమకూరు ఐసిఎల్ అండ్ అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమలో పర్యటించి విచారణ చేపట్టారు. సోమవారం ఎర్రగుంట్ల తాసిల్దార్ శోభన్ బాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి పులివెందుల ఆర్డిఓ చిలంకూర్ ఐసిఎల్ మైనింగ్ ప్రదేశంలో పర్యటించారు. మాట్లాడుతూ చిలంకూరు గ్రామస్తులు పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని అన్నారు. ఆ మేరకు విచారణ నిమిత్తం వచ్చామన్నారు. చిలంకూరు నుండి కలమల్ల వరకు ఉన్న రోడ్డు అధిక లోడుతో దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. అలాగే చిలంకూరు నుండి మాలెపాడు వరకు ఉన్న రస్తాను మైన్స్ వారు ప్రజలు వెళ్లడానికి వీలు లేకుండా అడ్డు వేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అక్కడ గ్రామస్తులు తెలియజేశారు. ఇక్కడ ఉన్న విషయాలను పరిశీలించి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ వారికి పూర్తిగా తెలియజేస్తామని ఆర్డిఓ తెలిపారు. తాము ఏమైనా ప్రశ్నించిన తమపై కేసులు పెట్టి సిమెంటు యాజమాన్యం భయభ్రాంతులకు గురి చేస్తుందంటున్న గ్రామస్తులు

# రైతన్నలు పొలం పిలుస్తోంది సద్వినియోగం చేసుకోండి

## బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులుఎం నాగరాజ

**బద్వేల్ మేజర్ న్యూస్...**రైతన్నలు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులుఎం నాగరాజ తెలిపారు. బద్వేల్ డివిజన్ పరిధిలోప్రతి మంగళ, బుధవారంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.. రేపు,ఎల్లుండి రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వివరాలు17.6.25(మంగళ వారం)బద్వేల్ మండలములో ఉదయం అనంతరాజపురం, మధ్యాహ్నం బోయినపల్లి గ్రామము లోగోపవరం మండలం..ఉదయం గోపవరం, మధ్యాహ్నం శ్రీనివాసపురం అట్లూరు మండలం..ఉదయం పాత అట్లూరు, మధ్యాహ్నం అట్లూరు సిద్ధవటం మండలం..ఉదయం వంతాటి పల్లి , మధ్యాహ్నం ఎస్.రాజంపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అలాగే 18.6.26 (బుధవారం) తేదీన. బద్వేల్ మండలంలో ఉదయం బద్వేల్,మధ్యాహ్నం గుంతపల్లి గోపవరం మండలంలో ఉదయం బేతాయ పల్లి, మధ్యాహ్నం రాజుపేట. అట్లూరు మండలంలో ఉదయం కొండూరు, మధ్యాహ్నం గోపీనాథపురం లలోసిద్ధవటం మండలంలో ఉదయం జ్యోతి, మధ్యాహ్నం పొన్నవోలు గ్రామంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, అనుబంధ శాఖల అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొంటారు. కావున రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందించే ప్రయోజనాలు, సాంకేతిక పరిజ్ఞానం పొందాలని మనవి.గ్రామ సభలు, క్షేత్ర పర్యటన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతుల పాల్గొని అధికారుల సూచనలు సమాలోచనలతో పంట లు వేసి లాభదాయకం పొందాలన్నారు..

# ఏఓ, హెచ్‌ఓలతో మర్యాదపూర్వక కలయిక

## వైఎస్ఆర్సీపి రైతు విభాగం కార్యదర్శి మస్తాన్ రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులను మర్యాద పూర్వకంగా కలిసినట్లు వైఎస్ఆర్సీపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి అన్నారు. ఇటీవల కొత్తగా వచ్చిన వీరిని సోమవారం వారి కార్యాలయాల్లో కలిసి రైతు సమస్యలపై దృష్టి సారించాలని విన్నవించినట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రత్యేక కృషి చేయాలని కోరామన్నారు.



# డాక్టర్ వరుణ్‌ను సన్మానించిన టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ వరుణ్ వరుణ్ కుమార్ రెడ్డి ఎన్టీఆర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం వద్ద అభినందన సభ నిర్వహించిన విషయం విధితమే. ఈ సభలో ఆయనను కలిసిన టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘు నాథ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్క రించారు. ఆయన మాట్లాడుతూ అనతి కాలంలోనే మంచి వైద్యునిగా పేరు గడించి, వైద్య సేవలో మెరుగైన వైద్య సేవలు అంది స్తున్న డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డికి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులుగా స్థానం లభించడం ఆనందకరమన్నారు. ఆయన సేవలు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి అభివృద్ధికి అవసరమని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని మంచి పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

### వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా

# ఎలిచెర్ల నాగ సుబ్బారెడ్డి..!

### అభినందించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మా నించిన నాగ సుబ్బారెడ్డి

**బద్వేల్ మేజర్ న్యూస్..** కాశినాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామానికి చెందిన ఎలిచెర్ల నాగ సుబ్బారెడ్డి. యువకుడు ఉత్సాహవంతుడు అయిన నాగ సుబ్బారెడ్డి నియమించడం హర్షనియం. ఎమ్మెల్సీ డిసీ గోవింద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా పార్టీ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా యువ నాయకులు ఆదిత్య రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.



# దళితుల భూమి సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వాలకు దళితుల సమస్యలు పట్టవా..? - ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు దళితులకు భూమిని కేటాయించి, భూమికి సంబంధించిన డిపారము,పాసు పుస్తకం,1 బి అడంగల్, ఆర్‌డిటి రిపోర్టు. ఎండన్ మెంట్, స్కెచ్ లు, అన్ని పత్రాలు ఉన్న దళితులు వారి భూమిని వారు సాగు చేసుకునే పరిస్థితి లేదని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం కడప ఆర్డీవో కార్యాలయం నందు దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో పాత కడప దళిత రైతుల భూమి సమస్యను పరిష్కరించాలని రిలే దీక్షలను చేపట్టారు. దీక్షలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. పాతకడప దళిత రైతుల భూమి సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ఆర్డీవో పోలీసులను, కలెక్టర్ మొదలుకొని రాష్ట్ర సచివాలయం వరకు ఉన్న అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగామని, కోర్టు మెట్లు కూడా ఎక్కామని అయినా కూడా దళితుల భూమి సమస్యను పరిష్కరించిన అధికారులు కరువయ్యారని ఆయన తెలిపారు. సుబ్బారెడ్డి దౌర్జన్యంగా భూమి ఆక్రమిస్తూ ఉంటే అధికారులు ఎందుకు ఆయనపై చర్యలు తీసుకోవడం లేదని, వెంటనే సుబ్బారెడ్డి అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారులు ఇచ్చిన భూమిని దానికి వచ్చిన సమస్యలను పరిష్కరించలేని అధికార యంత్రాంగం ఎవరికోసం పనిచేస్తున్నారని అయన ప్రశ్నించారు. సంబంధిత రెవెన్యూ అధికారులు వెంటనే పాత కడప దళిత రైతుల భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని పక్షాన రానున్న రోజుల్లో పోరాటాలను నిర్వహిస్తామని అంతవరకు ఈ దీక్షలను విరమించేది లేదని తేల్చి చెప్పారు. దీక్షలలో కూర్చున్న వారు దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం గౌరవ అధ్యక్షులు మడగలం ప్రసాద్, భూమి హక్కుదారులు, ఓబులేసు, చంటి, వీర సుబ్బయ్య, ఓబులేసు వెంకటసుబ్బయ్య, ఓబుళమ్మ, పాలమ్మా, వెంకట సుబ్బమ్మ, నాయకులు ఆర్.సి పి. నగర కార్యదర్శి మక్బుల్ భాష, డి.జి హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, తస్లిమ్ గంగన్న, తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికే చాలామంది ద్వితీయ స్థాయి బలిజ నేతలు టీడీపీ వీడి జనసేనలో చేరారు. మరికొందరు అదే దారిలో ఉన్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు, కీలకమైన ఓటు బ్యాంకు కలిగిన నేతలు అధిష్టాన వైఖరితో విసిగి మౌనంగా వ్యక్తిగత పనులకు పరిమితమయ్యారు. దీని ప్రభావము క్షేత్ర స్థాయిలో పార్టీపై స్పష్టంగా కనిపిస్తోంది.



# కలెక్టర్, ఎమ్మెల్యే లను ఘనంగా సన్మానించిన పట్రా నాయుళ్ళు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడానికి వచ్చిన కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మైదుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌ను భారీ గజమాలతో ఘనంగ సన్మానించిన మైదుకూరు నియోజక వర్గంలోని పట్రానాయుళ్ళు. ఈ సన్మాన కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచుపల్లె రామచంద్ర నాయుడు, బ్రహ్మంగారి మఠం మండల ఉపాధ్యక్షులు కూనపులి రాజానాయుడు, వెంకటేష్ నాయుడు, బ్రహ్మనాయుడు మొదలగు వారు చేసారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కడప జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ లు కలిసి పరిశీలించారు. బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లి పంచాయతీలో దాదాపు 50 ఎకరాలలో నిర్మించబోతున్న నవోదయ పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం తోట్లపల్లి పంచాయతీలో 23 కోట్ల రూపాయలతో నిర్మించిన అంబేద్కర్ గురుకుల పాఠశాలను పరిశీలించారు.బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడిపల్లె పంచాయతీలో స్మశానం కు సంబంధించిన 10.5 ఎకరాలలో చేయవలసిన అభివృద్ధి పనులను పరిశీలించి, ముందుగా స్మశానం చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని సంభందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీరి వెంట ఆర్ డి ఒ చంద్రమోహన్, స్థానిక తహశీల్దారు కార్తీక్, ఎస్సై శివప్రసాద్ వారి సిబ్బంది ఉన్నారు. అలాగే నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, బ్రహ్మంగారి మఠం మండలం టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మండల నాయకులు ముడమాల పోలిరెడ్డి, యస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి , కానాల మల్లిఖార్జున రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర ,బ్రహ్మంగారిమఠం మండలం టీడిపి మండల నాయకులు, నారాయణ యాదవ్ సాంబశివారెడ్డి, మేకల సుధాకర్, పూజా శివ యాదవ్ , రేకులకుంట రాజశేఖర్ నాయుడు మండల అధికారులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ధర్నాలు ర్యాలీలు నిరసనలకు అనుమతులు తప్పనిసరి

## జమ్మలమడుగు డి.ఎస్.పి కే.వెంకటేశ్వరరావు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు లేదా నిరసన కార్యక్రమాలు నిర్వహించుటకు పోలీసు వారి ముందస్తు పర్మిషన్ తప్పనిసరి తీసుకోవాలని జమ్మలమడుగు డిఎస్పి కె వెంకటేశ్వర్ రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధి లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, కమ్యూనిస్టు పార్టీ నాయకులకు మరియు వివిధ సంఘాల నాయకులకు  పోలీసు వారు తెలియజేయు ముఖ్య విషయం ఏమనగా,  జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో వివిధ సమస్యల దృష్ట్యా మీరు ఏవైనా ధర్నాలు లేదా ర్యాలీలు లేదా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలి. అని అనుకుంటే, మీరు కనీసం వారం రోజుల ముందు మీరు కార్యక్రమం నిర్వహించే పరిధిలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించి మీరు చేయబోయే కార్యక్రమం గురించి తెలుపుతూ, అక్కడ ఒక అప్లికేషన్ తీసుకొని, దాన్ని పూరించి ఆ అప్లికేషన్ తోటి జమ్మలమడుగు డీఎస్పీ వారి ఆఫీసును సంప్రదించిన ఎడల, డీఎస్పీ  మీకు పర్మిషన్ మంజూరు చేయబడును. ఎవరైనా గానీ ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు లేదా ర్యాలీలు లేదా నిరసన కార్యక్రమాలు నిర్వహించిన ఎడల, వారిపై భారతీయ న్యాయ సంహిత మరియు పోలీస్ యాక్ట్ మేరకు వారిపై చర్యలు తీసుకొనబడును తెలియజేశారు.

# కూటమి పాలనలో అప్పు తప్ప అభివృద్ధి లేదు

## వైయస్‌ఆర్‌సీపీ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అప్పు తప్ప అభివృద్ధి ఏమీ లేదని వైయస్ ఆర్‌సీపీ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం కడప నగరంలో జగన్ అంటే నమ్మకం.చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని పార్టీ నేతలతో కలిసి అవినాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పొదిలికి వైయస్ జగన్ వెళ్తే వైయస్‌ఆర్‌సీపీ నేతలపై రాళ్లు వేయించి.. తిరిగి వారిపై కేసులు పెట్టారు. పోలీసుల వేధింపులతో వైయస్‌ఆర్ సీపీ కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నాడు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారు. సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. ఏ ఒక్క పథకం అమలు చేయలేదు. 31 లక్షల మంది లబ్ధిదారులకు కోత విధించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని వైయస్‌ఆర్ కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారు అని అవినాష్‌రెడ్డి ఆక్షేపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, చంద్రబాబు తన రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం అశాంతి, అరాచకం, మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అన్యాయం చేస్తున్నారు.  అబద్దాలతో చట్టాన్ని ఉల్లంఘించడంతో లా అండ్ ఆర్డర్ రాష్ట్రంలో క్షీణించింది.  వైయస్ జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలందరికీ  నమ్మకం, భరోసా ఉండేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని అవినాష్‌రెడ్డి తెలిపారు.



# బ్యాంకు చోరీ కేసులో ముగ్గురికి రిమాండ్

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నూరు స్టేట్ బ్యాంకులో గత రెండు నెలల క్రితం జరిగిన చోరీ కేసులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచడంతో వారికి రిమాండ్ విధించినట్లు చెన్నూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి చెప్పారు.అలాగే మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం హుబ్లీ నాయకర్ నగర్ కు చెందిన బసవరాజు (28),గజేంద్ర గడ్ కు చెందిన సంజీవప్ప( 29 ),ఎల్లప్ప (22 )అనే వారితో పాటు మరో ముగ్గురు కలిసి ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేదీన రాత్రి చెన్నూరు స్టేట్ బ్యాంకులో చోరికి పాల్పడం జరిగిందని తెలిపారు.వీరు ముందుగా అదే రోజు రాత్రి కమలాపురం,ఖాజీపేటలో చోరీ చేసి బంగారం దొంగిలించడం జరిగిందని.అనంతరం అర్ధరాత్రి చెన్నూరు స్టేట్ బ్యాంకులో చోరీకి ప్రయత్నించి 30 వేల రూపాయల  మినహా ఇంకా ఏమి దొరకక పోవడంతో చోరీ విఫలయత్నం కావడంతో వెళ్ళిపోయారని తెలిపారు.ఖాజీపేట,చెన్నూరు పోలీసులకు సీసీ కెమెరాలు  పరిశీలించి చెన్నూరు,ఖాజీపేట చెందిన ఇరువురు సిఐలు కలిసి ముమ్మురంగా దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టగా ముగ్గురిని మే 24న అరెస్టు చేసి మే 30న కోర్టుకు హాజరు చేయడం జరిగిందన్నారు.వారికీ కోర్టు రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు.దొరికిన దొంగల పైన ఇక్కడే కాకుండా తిరుపతిలో కూడా పలు దొంగతనం కేసులు నమోదు అయినట్లు ఆయన చెప్పారు.